## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నాగర్ కర్నూల్ (టౌన్ )ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మాన్య నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఈ మాన్య నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామం నుండి జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల సబ్ స్టేషన్ లో విద్యుత్ మమ్మ త్తుల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం,దేశి ఇటిక్యాల,మంతటి చౌరస్తా , నల్లవెల్లి తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ప్రజలు, రైతులు విద్యుత్ శాఖ


తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 20 -04-2025 | పేజీ :-20


# రైతుల భూ సమస్యలు తీర్చే చట్టమే
# భూభారతి చట్టం



- ప్రజల అభిప్రాయాల మేరకే రూపొందించిన చట్టం
- పేద ప్రజల కన్నీరు తుడిచే ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రభుత్వం
- వందేళ్ళకు అనుగుణంగా రూపొందించిన చట్టం భూ భారతి చట్టం
- అవసరమైతే ప్రజలు సూచించిన అంశాలను సవరణ ద్వారా చట్టంలో చేరుస్తాం
- రైతుల కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి
- ఆధార్ లాగే త్వరలో భూధార్ ఇవ్వబోతున్నాం
- భూ భారతి చట్టం అందరికీ ఉపయోగపడేలా రూపొందించడం జరిగింది
- రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం- 2025 పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని భూ భారతి చట్టం వందేళ్లకు సరిపడే విధంగా ఉందన్నారు. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం అన్న మాటను నిలబెట్టుకున్నామని,ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చనున్నట్లు తెలియజేశారు. నాలుగు గోడల మధ్య చుట్టాల కొరకు రూపొందించిన ధరణి చట్టాన్ని రూపుమాపి రాష్ట్ర ప్రజలందరి భూ సమస్యలు తీర్చే భూభారతి చట్టంగా ప్రజల కొరకు తీసుకొచ్చామని,ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనామా అనే అంశాన్ని గత

మిగతా 2లో

# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- సంగారెడ్డిలో 500 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది
- కుల గణన ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంపుదల చేశాం

6లో

# మిషన్ భగీరథ పనుల వల్లే రోడ్లు అద్వానం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- 7, 8వ వార్డులలో రూ 21 లక్షలతో డ్రైనేజ్, సిసి రోడ్ల పనులు
- షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి కృషి



6లో



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**కెసిఆర్ పాలనలోని తెలంగాణ అభివృద్ధి**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**రాయపోల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:** బిఆర్ఎస్ ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు గులాబీ శ్రేణులు దండులా కదిలి రావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని జిఎల్ఆర్ గార్డెన్ లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ కు మంచి రోజులు రాబోతున్నాయని కార్యకర్తలు ఆధైర్యపడొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలిచే వారికే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభకు ప్రతి గ్రామము నుండి చీమలదండులా కదలాలని కోరారు. తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ దేనని అన్నారు. కొందరు నాయకులు మాట్లాడుతూ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద జరిగిన, ఎవరైనా అనారోగ్య పాలైన, మృతి చెందిన పార్టీ నుండి పరామర్శించేవారు లేకపోవడం బాధాకరమన్నారు. కనీసం మండల కమిటీ నాయకులు అయినా పరామర్శిస్తే వారికి వారి కుటుంబాలకు కొంత ధైర్యం కలుగుతుందని ఇకనైనా మండల కమిటీ సభ్యులు ఇది దృష్టిలో ఉంచుకోవాలన్నారు. యూత్ నాయకులు మాట్లాడుతూ యువతను మండల నాయకులు పట్టించుకోవడంలేదని, పార్టీ ఆదేశాల మేరకు ఏదైనా సమావేశం నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ముందు వాపోయారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కలుగజేసుకొని మాట్లాడుతూ ఇకనుండి ప్రతి ఒక్కరికి సమాచారం ఇవ్వడం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకి అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవాలను విజయవంతం చేద్దాం

**జగదేవపూర్: ఏప్రిల్19(ప్రజాజ్యోతి):** గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవాలను విజయవంతం చేద్దామని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఖాతా విరాహత్ అలీ పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన ప్రెస్ క్లబ్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఆవిర్భావించి 25 ఏళ్లు గడుస్తున్నందున రజతోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మే నెలలో ములుగు, జగదేవ్ పూర్, వర్గల్ మండలాల పరిధిలో ప్రస్తుతం మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లపై సెమినార్/రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వచ్చే జూన్ నెలలో ప్రెస్ క్లబ్ రజతోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో సభను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలతో పాటు గజ్వేల్ నియోజకవర్గ చరిత్రకు సంబంధించిన అంశాలతో సావనీర్ ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

# రైతుల భూ సమస్యలు తీర్చే చట్టమే భూభారతి చట్టం







(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదాబైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.రైతుల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు . ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు.రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్,ఆర్డీవో,కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు.రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.భూభారతి చట్టం ద్వారా సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుందన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు,సాగు భూములను ఇచ్చిన చరిత్ర అని,ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ సమస్యలు లేని ప్రభుత్వంగా ఉండబోతుందన్నారు. భూమి సాగు చేసుకుంటూ భూమిపై హక్కు లేని అర్హులైన ప్రతి పేదవారికి భూమిపై హక్కులు కల్పిస్తామని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సంవత్సరం కాలం పాటు ఇతర రాష్ట్రాలలోని చట్టాల్ని అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.గత ప్రభుత్వ కాలంలో ధరణి చట్టం ద్వారా రైతులు తమకు వారసత్వంగా వచ్చిన భూమి హక్కులలో అనేక సమస్యల వల్ల ప్రత్యక్ష నరకం అనుభవించారని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రతిపక్షాలు అవాస్తవాల్ని వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వాటిని గుర్తించి పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడే ఇందిరమ్మ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.పేద ప్రజలకు సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ,సన్న వడ్లకు 500 బోనస్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ,రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని,ప్రజలు వాస్తవాలను గుర్తించి తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేయనుందని తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా రూపొందించిన భూభారతి చట్టం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని భూభారతి చట్టం అమలైన తర్వాత ప్రజలు భూ భారతి చట్టం ముందు భూ భారతి చట్టం తర్వాత అని మాట్లాడుకుంటారని వివరించారు.భూ భారతి చట్టం రైతులందరికీ చుట్టంలా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న బంధం తెలుస్తుందని,భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని,భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు.భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని,సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని,మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవల్సిన అవసరం లేదనీ,భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు.స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు కూచకుళ్ళ దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ మేలు జరిగేలా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని రైతులు ఎవరు మధ్యవర్తుల, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని,చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలన్నారు. నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింద భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా సమగ్ర వివరాలు తెలుసుకోవాలని,నూతన చట్టాన్ని రైతులు అవగాహన చేసుకోవాలని సూచించారు.తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తెచ్చిందని రైతులకు మేలు జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని,గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆవకాశము లేదని,ధరణి వల్ల రైతులకు అనేక సమస్యలు వచ్చాయని భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టం ద్వారా బాధింపబడ్డ రైతులందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు అనుగుణమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,రైతుల భూ సమస్యలను నేరుగా వారి స్వగ్రామంలోనే రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారని తెలియజేశారు.



## జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చేయాలని బిజెపి పార్టీ డిమాండ్.

**మండల బిజెపి అధ్యక్షుడు యన్నం అనిల్ రెడ్డి.**

**కల్హే ర్. 19. ఏప్రిల్ ప్రజా జ్యోతి.:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి డిమాండ్ చేశారు. 2016లో బీబీపేటలో మొట్టమొదటిసారిగా జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. జొన్నలు అధికంగా పండిస్తున్న గ్రామం బీబీపేట. ఫతేపూర్. ఖాజాపూర్ ఇంద్రనగర్. మార్డి గ్రామాలలో అధికంగా జొన్న పంటను పండిస్తున్నారు కావున బీబీపేట్ గ్రామంలో వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. బీజేపీ నాయకులు చంద్రశేఖర్, నవీన్, రాజు, సంతోష్ జొన్న పండించే రైతులు రాజారాం గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు:

**శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్యాదవ్**

**- ఏప్రిల్ 27న ప్రభంజనం సృష్టిస్తాం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఛలో వరంగల్.. జై కేసీఆర్ అంటూ రాసిన వాల్ రైటింగ్స్ లో స్వయంగా పాల్గొని రాశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతిఒక్కరిని కోరుతున్నానని వెల్లడించారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడే పార్టీగా భారాసకు ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. బంగారు తెలంగాణను నాశనం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసే నిరంకుశ పాలనపై భారాస పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే సభతో ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ జనంలోకి రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలో భారాస లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ భారాస మాత్రమేనన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉండదని వెల్లడించారు. తెలంగాణ కోసం ఏర్పడిన భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసి.. కాంగ్రెస్ పై పోరుబాటకు సిద్ధం కావాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.



# మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగని మోటార్ల సహాయంతో నీరు తీసుకుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేశారు. ఈ నేపద్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి ఒకటవ ఫేస్ రెండవ లైన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద హెచ్ఐజి, ఈడబ్ల్యూఎస్ గృహ సముదాయాల ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు. స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని, అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని.. మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపోయి, అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని, ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ అధికారుల తో మాట్లాడి సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని, గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని,



హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారిపోయిందని. అంతేకాకుండా కెపిహెచ్బి కి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని, దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని, ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాటర్ వర్క్స్ అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీస్తు పునరుత్థానాన్ని ఆనందంతో, సహవాసంతో జరుపుకుందాం వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** బిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశ గొప్పతనం,దానిని గౌరవిస్తూ అన్ని మతాల పండుగలకు సమప్రాధాన్యత నిస్తూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమే.యేసుక్రీస్తు మరణము జయించి తిరిగి లేచిన ఉదంతాన్ని స్మరిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ క్రైస్తవుల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ర్యాలీని పాస్టర్లు మహిళలు,యువకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలందరి పాపములను తుడిచి వేయడానికి యేసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున సిలువపై మరణించి ఆదివారము రోజున మరణము జయించి తిరిగి పునారుద్దానుడై లేచిన సందర్భంగా ఈస్టర్ పండగ జరుపుకుంటారు.ఈ సందర్భంగా ఈస్టర్ ముందురోజు శనివారం యేసుక్రీస్తు ప్రభువు మరణ,పునారుద్దానములను స్మరిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని



ప్రారంభించడం చాలా సంతోషమని ఆయన అన్నారు.యేసు క్రీస్తు ప్రభువు ప్రేమా,శాంతి,క్షమా గుణాలకు ప్రతిరూపం,ఆ క్రీస్తు ప్రేమా,శాంతి అందరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం చందానగర్ నుండి హైదరనగర్ డివిజన్ ఫెలో షిప్ చర్చి వరకు సాగనుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసుపాదం, కమలాకర్,స్వర్ణలత,శ్రీనివాస్,కేఆర్డివి ప్రసాద్ రావు,సౌందర్య రాజన్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**ఓ పన్ విద్యార్థులకు సంగారెడ్డి లో పరీక్షల నిర్వహణ.బిమండల విద్యాధికారి భీం సింగ్ నాయక్.ముని పల్లి ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):ముని పల్లి మండలములోని కంకో ల్ స్టడి సెంటర్లో ఓపెన్ 10, ఓ పన్ ఇంటర్ మీడియట్ లో ప్రవేశం తీసుకున్న విద్యార్థులకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణములో పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధి కారి భీం సింగ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి తోమాట్లాడుతూ ఒ పన్ 10వ,తరగతిలో 150,ఓపెన్ ఇంటర్ మీడియేట్ లో 30 ,మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువు కొని మంచి మార్కులు పొందాలని భవిష్యత్తులో మంచి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అంది పుచుకోవాలని సూచించారు**






## క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిచెన్ వేదిక షెడ్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కోహెడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 4,50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే కిచెన్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి కిచెన్ షెడ్డు వేదిక క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ నిర్వాహకులు కుశల్ రెడ్డి కందాల తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్డు వేదిక షెడ్డు ఏర్పాటుకు ముందుకు వచ్చిన క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ నిర్వాహకులు కుషల్ రెడ్డి తన తాతగారు అయిన కందాల గోవర్ధన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా విద్యాలయంలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.తన నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కోహెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 సంవత్సరాల క్రితం తాను నిర్మించిన గదులు తప్ప నేటికీ కొత్తగా అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తే ఉత్తీర్ణత శాతం పెరగడమే కాకుండా లక్షల రూపాయలు ఫీజులుగా చెల్లించే ప్రైవేటు పాఠశాల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు కన్నెత్తి చూడరన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్, కోహెడ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్, గౌరవ సలహాదారులు కాటేపల్లి రాఘవేందర్ రెడ్డి, జక్కు సందీప్ గౌడ్,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్,ఎస్సై వెంకట్ రెడ్డి, సహకార బ్యాంక్ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ శాలలను తనిఖీ చేసిన యం ఈ ఓ. ముని పల్లి

**ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి.):** ముని పల్లి మండల పరిధి లోని మల్లిఖార్జున పల్లి, చీల పల్లి ,గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి భీం సింగ్ నాయక్ , శనివారము రోజున తనికిచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నీ ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో మంచి మార్కులు ,ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తరగతులకు అనుగుణంగా ఉన్నారా లేదా అనే విషయాన్ని గమనించిన ఆయన విద్యాప్రమాణాలను పరిశీలించారు.



# దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ ఆయన సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్

- దేశం కోసం గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసింది
- బీజేపీకి, ఈడీకి భయపడుతుందని అనుకుంటే అది కమలం పార్టీ పొరపాటే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** కేంద్రమంత్రి బండి సంజయ్ గాంధీ కుటుంబం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కి పాల్పడకపోయేదా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారు..! స్వాతంత్ర ఉద్యమంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల గొంతుకగా నిలిచింది. స్వాతంత్ర ఉద్యమంలో భారతీయుల తరుపున ఒక పత్రిక ఉండాలనే లక్ష్యంతో నెహ్రూ 1938 లో నేషనల్ హెరాల్డ్ ను ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సొంత పత్రికైనా నేషనల్ హెరాల్డ్ కు కాంగ్రెస్ సాయపడడంలో తప్పేముంది, అందులో వ్యక్తిగతంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రయోజనాలేముంటాయి, ఇక్కడ డబ్బు మార్పిడి లేనప్పుడు మనీలాండరింగ్ కేసు ఎలా నమోదు చేస్తారు. రూ 90 కోట్లు అప్పుల్లో కూరుకుపోయిన నేషనల్ హెరాల్డ్ ఎలాంటి లాభాపేక్ష లేని యంగ్ ఇండియా సంస్థ ద్వారా గట్టెకించేందుకు ప్రయత్నిస్తే తప్పు పడతారా ? మొత్తమంతా పారదర్శకంగా ఉన్నా రాజకీయకక్షతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ తమ అవసరమైనపుడల్లా ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగపరుస్తోంది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందని అన్నారు. దేశంలో రోజు రోజుకు బీజేపీ ప్రభుత్వం మసకబారడం, కాంగ్రెస్ ప్రజలకు చేరువవుతుండంతో దిక్కు తోచని నరేంద్ర మోదీ సర్కార్ మరోసారి ఈడీ అస్త్రాన్ని ఉపయోగించింది. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను ఆ వర్గాలు అక్కున చేర్చుకుంటే పాలుపోనీ బీజేపీ ఈడీ పేరుతో కుట్రలు ప్రారంభించింది అన్నారు. బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు. కులం, మతం పేరు చెప్పుకొని ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకోవాలని చూస్తారన్నారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందనుకోవడం పగటి కలే అన్నారు. బలం లేకున్నా ఎందుకు హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు ఉంటుందన్న ఆశతో, ఎవరి ఓట్లు వస్తాయనే నమ్మకంతో బరిలో నిలిచారని అన్నారు. బిఆర్ఎస్ తో రహస్య ఒప్పందం నిజం కదా, సంఖ్య బలం లేని మీరు ఎవ్వరి ప్రేమతో ఇంకా ఎవ్వరి అండదండాలు చూసుకొని పోటీచేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం మురికికూపంగా ఉన్నసబర్మతి నదిని బీజేపీ పర్యటన హబ్ గా మార్చుకుందన్నారు. కానీ తెలంగాణాలో మూసి రివర్ డెవలప్మెంట్ కు ఎందుకు అడ్డుపడుతున్నారని బీజేపీ నేతల తీరు సరైయింది కాదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# భూభారతితో రైతులకు సత్వర న్యాయం

- భూభారతితో భూ రికార్డులు పటిష్టం
- నూతన భూభారతి చట్టాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి , ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** పుల్కల్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూభారతి రైతుల భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల, రెవెన్యూ చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలామంది మేధావులు, రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూభారతిలో చాలా సులభతరంగా రైతు సమస్యల్ని పరిష్కరించవచ్చున్నారు. రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు మార్చడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు. రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చని, తాహసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు, ఆర్డిఓ ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతుకు భూ సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యేలా ఈ చట్టం లో ఉందన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తప్పునిసరిగా మెనూ అమలు చేయాలని కస్తూరిబా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, రైతు సంఘం నాయకులు, రైతులు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు..

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవము పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు హాజరై ఆ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ప్రసాద్ రాయుడు, విజయ్, చౌదరి, సురేష్, భక్తులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**53 యూనిట్ల రక్తం సేకరణ**

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్సి ప్రకాష్, యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, తెరల శ్రీనివాస్, దొంతుల అన్నయ్య, నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ హరినాథ్, నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, పబ్బ నరేష్, లింగ వేణుగోపాల్, సతీష్, రమాకాంత్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి, జమీల్, వెంకటరమణ, టెంపుల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్ లో రెసోనెన్స్ చారిత్రాత్మక విజయం

**- విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సత్కారం**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా జేఈఈ మెయిన్ 2025లో హైదరాబాద్‌లోని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు చారిత్రాత్మక విజయం సాధించారు. మాదాపూర్ లో గల రెసోనెన్స్ స్కూల్ విజ్డమ్ క్యాంపస్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులను రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో అద్భుత విజయం సాధించడం రెసోనెన్స్ ప్రతిభ మరోసారి నిరూపితమైందన్నారు. ఐఐటీ,ఎన్ఐటీ, నీట్, ఇతర మెడికల్ ప్రవేశ పరీక్షల్లో అగ్రశ్రేణి ర్యాంకులు సాధించడంలో ముందంజలో ఉన్నామన్నారు. రెసోనెన్స్ విద్యార్థి అర్చిస్మాన్ 295/300 స్కోర్ చేయడంతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ర్యాంక్ 13 వచ్చిందన్నారు. హైదరాబాద్ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 100 పర్సెంటైల్ సాధించారన్నారు. 57 మంది విద్యార్థులు 99 పర్సెంటైల్ పైగా మార్కులు సాధించారన్నారు. మొత్తం 285 మంది విద్యార్థులు విభిన్న సబ్జెక్టుల్లో 99 పర్సెంటైల్ పైగా వచ్చాయన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ విద్యార్థులు ఈ సంవత్సరం జేఈఈ మెయిన్ పరీక్షల్లో దేశవ్యాప్తంగా అసాధారణ విజయాలు సాధించారన్నారు. హైదరాబాద్‌లోని అన్ని క్యాంపస్‌ల నుంచి 1500 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత పొందారన్నారు. అందులో 57 మంది విద్యార్థులు 99 శాతం పైగా సాధించారని చెప్పడం గర్వంగా ఉందన్నారు. ఇది మా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి నిదర్శనమన్నారు. టాప్ 4 విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగిందన్నారు. హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి పల్లా శివ సంకేత్ రెడ్డి, పీ వెన్నెల, పీ దివిత్ రెడ్డి వివిధ సబ్జెక్టుల్లో 100 పర్సెంటైల్ సాధించారన్నారు. జేఈఈ మెయిన్ 2025లో 99.31 శాతం పైగా ఎన్టీఏ స్కోరు సాధించిన హైదరాబాద్ విద్యార్థులు వీరు.. వేదాంత్ సక్సేనా (99.9492), నాగంవార్ హరితేజ్ (99.9226), సురవరం ప్రణయ్ రెడ్డి (99.9067), పల్లా శివ సంకేత్ రెడ్డి (99.8799), పీ వెన్నెల (99.7884), అవనీష్ నితిన్ కాబ్రా (99.7120), పీ దివిత్ రెడ్డి (99.6929), బింగి శ్రీహర్ష (99.6900), గాండ్ల అనిరుధ్ (99.6435), ఎండీ రిఫా ఉర్ రెహమాన్ (99.5851), సిద్ధార్థ రాఘవ (99.5659), క్షితిజ్ జైన్ (99.5611), పోలనాటి అనిష్ (99.5500), ప్రణయ్ వెంకటేష్ (99.5179), వీ శశి కౌశిక్ (99.4890), బీ తన్మయ్ కార్తీక్ (99.4446), ప్రాథా అకిరి (99.3631), తవనం శ్రీవిద్య (99.3525), హర్షిత రాంగోజు (99.3357), ఎస్ రెథేష్ (99.3150). దేశవ్యాప్తంగా జేఈఈ, ఎన్ఐటీ, నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే రెసోనెన్స్ 2001వ సంవత్సరంలో ఐఐటీ మద్రాస్‌కు చెందిన ఆర్కే వర్మ స్థాపించారు. దీని ప్రయాణం రాజస్థాన్‌లోని కోటాలో ప్రారంభమైంది. రెండు దశాబ్దాల కాలంలో దేశవ్యాప్తంగా విస్తరించింది. రెసోనెన్స్ ప్రస్తుతం 87 నగరాల్లో 150 పైగా కేంద్రాలతో కలదు. ఇప్పటివరకు తొమ్మిది లక్షలకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది . 3,25,000 పైగా విద్యార్థులను ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ ర్యాంకర్లుగా తీర్చిదిద్దింది. ఈ అద్భుత విజయాలతో 2018లో హైదరాబాద్‌లో ప్రవేశించింది. పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో ప్రారంభమైన రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రాలు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నాయి. ప్రతి ఏడాది 80 శాతానికి పైగా విద్యార్థులు విజయవంతంగా అర్హత సాధిస్తూ.. హైదరాబాద్ విద్యా రంగంలో రెసోనెన్స్ ఒక విశ్వసనీయ బ్రాండ్‌గా నిలిచింది.

## మహానుభావులు ఇచ్చిన స్ఫూర్తి తోటి శాసనమండలి లో పేద ప్రజల గొంతుకనైత.

**సిపిఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం.**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ సమావేశం సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రావడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధనవంతులు వ్యాపారస్తులకు నిలయమైనటువంటి పార్లమెంటు అసెంబ్లీ నేడు ఒక రైతుబిడ్డగా శాసన మండల సభ్యునిగా నన్ను కమ్యూనిస్టు పార్టీ పంపించడం చాలా గర్వకారణమని పార్టీ నాయకులైనటువంటి ధర్మ బిక్షం ఇచ్చినటువంటి స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తానని కాంగ్రెస్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిచేసే వరకు ప్రజల తరఫున మాట్లాడతానని అన్నారు. గతంలో పార్లమెంటులో శాసనమండలం కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై చర్చించేవారని కానీ నేడు పార్లమెంటు అసెంబ్లీ వ్యాపారస్తులకు రౌడీలకు, డబ్బులు ఖర్చు పెట్టే వారితో నిలయం అయిందని వారికి భిన్నంగా ప్రజా సమస్యల కోసమే పనిచేస్తానని అన్నారు. మనుషులు బలహీన పడలేదని కమ్యూనిజం బలహీన పడలేదని ప్రజలు తెలుసు కుంటున్నారని కావున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండి వారి సమస్యల కోసం పనిచేస్తే రానున్నది కమ్యూనిజమే అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి అధ్యక్షతన ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,రవి చందేర్, హరినాథ్ రావు,తులసి,మహేందర్,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, రాములు,ఏఐటీయూసీ నాయకులు బిక్షపాతి,యాదయ్య, కృష్ణమూర్తి, నర్సింహా రెడ్డి ,స్వామి, సామెల్, యాదగిరి, రమేష్,సుంకి రెడ్డి,కమలమ్మ,కృష్ణ,శ్రీనివాస్,ముసలయ్య లతో పాటు అనేక యూనియన్లకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## చదువుల్లోనూ ఆటల్లోనూ శ్రీ చైతన్య దే అగ్రస్థానం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** శ్రీ చైతన్య విద్యాసంస్థ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను చదువులో ముందు వరుసలో నిలిచేలా కృషి చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం ఇదే వరుసలో విద్యార్థులను క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థకు కీర్తి ప్రతిష్టలు నలు దిక్కుల వ్యాప్తి చెందేలా పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం హర్షించదగ్గ విషయమని,గణితము సైన్స్ ఇతర సామాజిక శాస్త్రాలు విద్యార్థుల్లో వైజ్ఞానిక శక్తిని పెంపొందిస్తాయని, క్రీడలు విద్యార్థుల దేహదారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మనసుకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీమతి సీమ బొప్పన, శ్రీధర్ అన్నారు. బిఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్స్ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని అగ్రస్థానం లో నిలిచారు. గత నెల రోజులుగా నిర్వహిస్తున్న బిఎస్ రావు స్పోర్ట్స్ మీట్స్ లో ఆటలు,కళల్లో హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ విద్యార్థులు వరుస విజయాలను సాధించడం పట్ల ఏజీఎం సతీష్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థుల విజయానికి గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేనారెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వాలీబాల్ కోచ్ షాజియా, హైదరాబాద్ ఉమెన్స్ క్రికెటర్ త్రిష, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి,హయత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జె.కిరణ్మయి, శేఖర్, ఉమాకాంత్, రాజశేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పనుల వల్లే రోడ్లు అధ్వానం

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**7, 8వ వార్డులలో రూ 21 లక్షలతో డ్రైనేజ్, సిసి రోడ్ల పనులు**

**షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి కృషి**

**ఏప్రిల్ 19, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి (ప్రతినిధి ):** గతంలో మిషన్ భగీరథ పనుల వల్ల పట్టణంలో అనేక సీసీ రోడ్లు ధ్వంసం అయ్యాయని, ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సిసి రోడ్లను నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడానికి కృషి చేస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో శివ హౌస్ నుండి అనంతయ్య ఇంటి వరకు 10 లక్షల రూపాయల విలువైన సిసి రోడ్డు పనులతో పాటు అనిల్ ఇంటి నుండి దయానందం ఇంటి వరకు 5 లక్షల రూపాయల జనరల్ ఫండ్ తో 8వ వార్డులో సీసీ రోడ్డు పనులు, అదేవిధంగా ఓల్డ్ హైవే భరత్ పెట్రోల్ పంపు నుండి భాష్యం స్కూల్ వరకు ఆరు లక్షల రూపాయల జనరల్ ఫండ్ తో ఏడో వార్డులో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు పుర ప్రముఖులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పట్టణ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల రూపకల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో మిషన్ భగీరథ పనుల నిమిత్తం అనేక సీసీ రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటిని మళ్లీ పునర్ నిర్మించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపాలిటీ నుండి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు మంచినీరు తదితర అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. వేసవికాలం ని దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరాకు ఎలాంటి అవంతరాలు లేకుండా మున్సిపల్ కార్యాలయానికి అన్ని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇక ముందు పెద్ద ఎత్తున ఒక ఉద్యమంలో చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శాంతమ్మ, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య తదితర స్థానిక నేతలు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- సంగారెడ్డిలో 500 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది
- కుల గణన ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంపుదల చేశాం

**సంగారెడ్డి , ఏప్రిల్ 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శనివారం సంగారెడ్డి లో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం వస్తుంది అన్నారు .15 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అందేలా వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు ప్రజలకు ఏం చేయాలో అన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు .అయినా వాటిని చెప్పుకోవడం లేదన్నారు. ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారిని ఆదుకునే పథకాలను తీసుకొచ్చే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుంది అన్నారు. అత్యంత వెనుకబడిన వారిని ఆదుకోవడం సామాజిక న్యాయం చేయడం ద్వారా వర్గీకరణ ఫలాలు అందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు వేల సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తూ మరోవైపు నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సబ్సిడీ లోన్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో మరో 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, టి జి ఐ ఐ సి నిర్మల జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

- వాటర్షెడ్ పథకాలతో ఎనిమిది గ్రామాల స్వరూపాలు మారుతాయి.
- పది కోట్ల 58 లక్షలతో కోహీర్ మండలంలోని పీచర్యాగడ్ వాటర్షెడ్ పథకం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.58 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ
- మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి , ఏప్రిల్ 19 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** నీరు లేనిది మానవ మనుగడ లేదని మానవ మునగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శనివారం కోహిర్ మండలం పీచెర్యాగడ్ గ్రామంలో ప్రధానమంత్రి కృషి పించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 కోట్ల 56 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచభూతాలలో భాగమైన మీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షర్ట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. వర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా కందకాలు చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయ, వ్యవసాయ వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్షెడ్ నిధులను కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం



కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయి అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందుకెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్మెంట్తో పనిచేస్తున్నదన్నారు. ఈ వాటర్షెడ్డు ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడ్ తో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయి అన్నారు. వాటర్షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రిస్తా అనుకూలంగా స్పందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఆయా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు.



## ముకుంద జ్యువెలర్స్ షోరూమ్ ను ప్రారంభించిన పి ఎస్ సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... గంగారాం లో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనియం అని,ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని,వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదీనాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను పీఏసీ చైర్మన్ గాంధీ అభిలాషించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, నరేందర్ పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేలకొరిగిన పంట

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** శుక్రవారం ఈదురు గాలులతో కురిసిన భారీ అకాల వర్షానికి అబ్దుల్లాపూర్మెట్ మండలం గండి చెరువు గ్రామంలో వరి పంటలతో పాటు, కూరగాయల తోటలో దెబ్బతిన్నాయి. భారీగా వీచిన ఈదురు గాలులకు మామిడి చెట్లకు కాసిన మామిడికాయలు నేలరాలగా, తాడిచెట్లు విరిగి నేలకూలాయి. గండి చెరువు గ్రామంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్. భాస్కర్ చారి ఏ ఈ ఓ రఘు, గ్రామ రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. 20 శాతం నుండి 50 శాతం వరకు పంట నష్టం జరిగినట్లు, సుమారు 20 ఎకరాల పంట నష్టం వాటిలినట్లు అధికారులు అంచనా వేశారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన

**కేశంపేట ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి):** కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో ని రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు కొత్తగా 12960 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 786 మంది లబ్ధిదారులను ఎన్నుకొని వచ్చేనెల 5వ తేదీ నుండి ఇంటి నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలియజేశారు నాలుగో విడతలు ఇంటి నిర్మాణ డబ్బులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికి మొదటిసారిగా బేస్మెంట్కు లక్ష రూపాయలు రెండో రెండవసారిగా ఒక లక్ష ఇరవై ఐదు వేలు గోడలకు మూడోసారి 1,75,000 స్లాబ్ కు నాలుగో ఒకసారి లక్ష రూపాయలు ఇంటి గోడలకు సిమెంట్ చేసుకోవడానికి మొత్తం ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందుతుందని ఆయన తెలిపారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధ వంతంగా ముందుకు సాగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమినీ నాగరాజు),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త),

ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్,

ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ),

కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం ఎన్నికయ్యారు.

# రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి రావాలి

**- బిఆర్ఎస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కసిరే వెంకటేష్**

**- ఆలూరు గ్రామంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** టిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరు వాడల నుంచి లక్షలాది గులాబీ దండు తరలిరావాలని ఆలూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కసిరే వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో వరంగల్ జిల్లా ఎలుకతుర్తి ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను గ్రామ ప్రెసిడెంట్ షాబాద్ శ్రీనివాస్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు తోట చంద్రశేఖర్ శేఖర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదేండ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగమన్నారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో హామీలను తుంగలో తొక్కి, ఆరు గ్యారెంటీలను విస్మరించిందన్నారు. ప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో అధికారం బిఆర్ఎస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ రజతోత్సవ



సభకు గ్రామాలలో వాడల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ పాయుమ్, చాకలి శ్రీనివాస్, తమ్మగోని ప్రభాకర్, మాదిరెడ్డిపల్లి కుమార్, పూల పల్లి పృథ్వీరాజ్, గడ్డ మీది బాబు, తోట నాగేష్, కుమ్మరి నర్సింలు, సూటి నరసింహులు, ఖదీర్, కమ్మెట అమర్, మాదారం బాలరాజ్, ప్రవీణ్, రవి, మకరం రాజు, పరిగి, నర్సింలు, కుమ్మరి హనుమంతు, వెంకటేష్, కొత్త కురువ గోపాల్, ప్రవీణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**విజేతలను మెడల్స్ తో సన్మానించిన ప్రిన్సిపల్ శౌరెడ్డి**

**యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఐఎన్టిఎస్ఓ పరీక్ష ఫలితాల్లో యాచారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. పరీక్ష ఫలితాల్లో విజేతలైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శౌరెడ్డి సన్మానించారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు ఆయా విభాగాల్లో బహుమతులతో పాటు బంగారు పతకాలు సాధించారు. విజేతలైన వారిని ప్రిన్సిపల్ సన్మానించి మెడల్స్ తో సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో పాఠశాల ఎప్పుడు ముందుంటుందని వివరించారు. కార్యక్రమంలో ఏజీఎం వీర రెహమాన్, కోఆర్డినేటర్ రమేష్, పాఠశాల డీన్ ప్రవీణ్ కుమార్ టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశోధనలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి



**మొయినాబాద్: ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** సమాజంలో పరిశోధనలు ఎంతో ముఖ్యమని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కూడా సూచించారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో రిసెర్చ్ సూపర్వైజర్ డాక్టర్ బోయిని రాజేందర్రెడ్డి అధ్వర్యంలో అడ్డగట్ల నాగరాజు ఇంజనీరింగ్ విభాగంలో ట్రాన్స్ఫార్మర్ లెస్ సింగల్ ఫేస్ మల్టీలెవల్ ఇన్వెర్టర్ ఫర్ సోలార్ ఫోటోవోల్టైక్ సిస్టమ్స్ విత్ వోల్టేజ్ బూస్టింగ్ ప్రాపర్టీపై పరిశోధన చేయగా డాక్టరేట్ సాధించాడు. ఈ సం దర్భంగా నాగరాజును సాత్వికరెడ్డి శనివారం అభినందించి డాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా సమాజంలో పరిశోధనలు ఎంతో అవసరమని వాటి ద్వారానే ప్రజలు ప్రభావితమవుతారని తద్వారా సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధనలు చేయడం భారతదేశానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకురావచ్చు అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శంకర్గం. ప్రొఫెసర్ క్రిష్టోఫర్, డీన్ రాజు, రాజేందర్రెడ్డి, జగదీశ్వర్, పీఆర్ఓ గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాలి



**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ సమీపంలో పద్మావతి కన్వెన్షన్ హాల్ భూ భారతి అవగాహన సదస్సుకు విచ్చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చేవెళ్లలో నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చేవెళ్లలో ఏర్పాటు చేయాలన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం వలన చుట్టుప్రక్కల మండల గ్రామాల విద్యార్థులందరికీ అందుబాటులో ఉంటుందని రవాణా సౌకర్యం కూడా అందరికీ మెరుగ్గా ఉంటుందని అన్నారు. అందరి సౌకర్యాలు దృష్టిలో ఉంచుకొని చేవెళ్లలో నిర్మించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చేవెళ్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు



కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి

**వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క**

**సంగారెడ్డి , ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు.దఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల గురించి కలెక్టర్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ అందులో %ఐకెజూ 107, ఙుఖుఒం 88, ఎఎెం 21 ఒజూశీ% :02 కేంద్రాలో ప్రస్తుత సీజన్ లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి ధాన్యం పంట పండించచారనీ ఇందులో దొడ్డు రకం ధాన్యం 88,033 ఎకరాలలో మరియు సన్న రకం ధాన్యం 7654 ఎకరాలలో పండించారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా:2,07,456 మెట్రిక్ టన్నులు (దొడ్డు ధాన్యం:1,93,677 మెట్రిక్ టన్నులు, సన్న ధాన్యం:13,779 మెట్రిక్ టన్నులు),1,52,000 %వేం% దొడ్డు ధాన్యం మరియు 2,000 %వేం% సన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయవచ్చు అని అంచనా వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ నోరు అదుపులో పెట్టుకో!

**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రధాని నరేంద్రమోడీని వాడు వీడు అనడం మంచి పద్ధతి కాదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఇటీవల ఎమ్మెల్సీ పదవి చేపట్టిన అద్దంకి దయాకర్ కి మంత్రి పదవి ఇస్తారేమోనని ప్రధాని మోడీపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. దళిత జాతిని తలదించుకునే పరిస్థితి తీసుకు వస్తున్నావని విమర్శించారు. మాట తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. భారతదేశం గాంధీ జాగీరా.... రాహుల్ గాంధీ కి అధికారం రాకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ మతం, కులాల మధ్య చిచ్చు పెట్టి పాలించిందన్నారు. ఎమ్మార్జెన్సీ, నాయకులను జైళ్లలో పెట్టించింది కాంగ్రెస్సే అని గుర్తు చేశారు. ఇతర దేశాలకు సంపదను కట్టబెట్టిందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, దేశ రక్షణ, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. 370 ఆర్టికల్, రామమందిరం, వక్ఫ్ బోర్డు, త్రిబుల్ తలాక్ వంటి చారిత్మకమైన



పనులు వంటి చారిత్మకమైన పనులు మోడీతోనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యమని, అందరూ సమానంగా ఉండాలన్నదే బీజేపీ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, నాయకులు శర్వలింగం, ఆంజనేయులు గౌడ్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, జయశంకర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, జయసింహారెడ్డి, అభిలాష్ రెడ్డి అనంతయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీతకు ఘన సన్మానం

**బాలానగర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన ఓ సంగీత ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఎమ్.జె. పరంజ్యోతిని శనివారం తన కార్యాలయంలో బాలనగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు అభినందించి శాలువా కప్పి సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీతను సన్మానించడం ఒక గౌరవంగా పరిగణించ బడుతుందని పేర్కొన్నారు. ఈ అవార్డును సాధించిన వ్యక్తి ఒక ప్రత్యేకమైన ఘనత



సాధించాడని భావిస్తారని ఈసందర్భంగా అన్నారు. రానున్న భవిష్యత్తులో పరంజ్యోతి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



## బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ లో నిర్వహించిన హఫీజ్ పేట్ డివిజన్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య అజెండా రాజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలని, 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ గొప్ప తనాన్ని అందరికి తెలియజేయాలాని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ కృష్ణ గౌడ్, వాళ్ల హరీష్, మిద్దెల మల్లారెడ్డి, బాబు మెహన్ మల్లేష్, శేఖర్ గౌడ్, జమీర్ శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి,రవీందర్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ట్రాఫిక్ పోలీసుల సేవలు భేష్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ రోడ్లపై తమ విధులను నిర్వర్తిస్తుంటారు ట్రాఫిక్ పోలీసులు.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తప్ప వారికి వేరే ఆలోచన అంటూ ఏదీ ఉండదు. రోడ్లపై రాకపోకలు కొనసాగించే వాహనదారుల మనస్తత్వాలు భిన్నంగా ఉంటాయి. అయినా వారందరికీ సర్ది చెబుతూ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ పోలీసులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తుంటారు. శనివారం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ రాజధాని హెూటల్ దగ్గర ఒక కారు నడిరోడ్డుపై ఆగిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాచర్ల రాజు అది గమనించి అక్కడకు చేరుకొని కారు డ్రైవర్ సహాయంతో ఆగిపోయిన కారును రోడ్డు ప్రక్కకు నెట్టడంతో ట్రాఫిక్ సాఫీగా సాగిపోయింది. నడిరోడ్డుపై విధులను ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించడం కత్తి మీద సామే,ఒకవైపు తన విధులను నిర్వర్తిస్తూనే ఆగిపోయిన కారు డ్రైవర్ కు చేయూతనందించడం మనమందరం ఆ ట్రాఫిక్ కానిస్టేబుల్ కు హ్యాట్సాఫ్ చెప్పడమే.




# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు భూ భారతి చట్టం

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- భూ పరిపాలనలో భూ భారతి చట్టంతో నూతన అధ్యాయానికి శ్రీకారం
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య




**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై రైతులకు రెవెన్యూ అధికారులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ పాల్గొన్నారు. భూ భారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ చదివి వినిపించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా రైతులకు ప్రజలకు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా రైతులు ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభించిందని గుర్తు చేశారు. భూమి హక్కుల భద్రతకు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతిని అమల్లోకి తెచ్చిందన్నారు. కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టం గురించి రైతులకు క్లుప్తంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఏలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం చరిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆరో వారి చట్టం ఉపకరిస్తుందని రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహనను ఏర్పరుచుకోవాలని భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలను అబ్బో భారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థ ఉంటుందని ఈ చట్టం ద్వారా భూములకు వారి భూముల వివరాలతో కూడిన భూదార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే ఆపిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని ఇప్పుడు ఆర్డిఓ కలెక్టర్ సీసీఎల్ఏ స్థాయిలలో ఆపిల్ వ్యవస్థ ఉందని ప్రతి అంశం భూ భారతి పోర్టల్ లో ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. భూ భారతి చట్టంలోని కీలక అంశలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్ సాదా బై నామాల క్రమబద్ధీకరణ పట్టాదారు పాసుపుస్తకాలు అప్పిలు వ్యవస్థ రివిజన్ అధికారాలు గ్రామ రెవెన్యూ రికార్డులు రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

# కేంద్ర ప్రభుత్వం లబ్దిదారులకి రేషన్ బియ్యం అందిస్తుంది

- రేషన్ బియ్యం పంపిణీలో కాంగ్రెస్ వాటా ఎంత?
- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం





**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంతో బిజెపి నేత చీర మహేందర్ ఇంట్లో మధ్యాహ్న భోజనం చేశారు. అదే విధంగా రేషన్ షాప్ ను సందర్శించాడు ఈసందర్భంగా రత్నం మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తున్నామని గొప్పలు మన చెప్పుకుంటుందని, లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న వాటా ఎంత గొప్పవని అని ప్రశ్నించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వమే రేషన్ బియ్యం అందిస్తుందని, ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి బీజేపీ నాయకులు ఆంజనేయులు గౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి శర్వలింగం, వెంకట్ రెడ్డి, అడెట్ల శ్రీనివాస్, మాణిక్యారెడ్డి, జై శంకర్ శామలయ్య, పత్తి సత్యనారాయణ, రమేష్, శ్రీనివాస్, రాజు, అభిషేక్ రెడ్డి, కృష్ణ మోహన్ ,పాగా వెంకటేష్, కృష్ణ రెడ్డి, రవీందర్, రమేష్ ,మల్లేష్. రంగా రెడ్డి, రవి దేవుని ఎర్రవల్లి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహానగరంలో యూట్యూబర్స్ ఆగడాలు

**స్వీట్ షాప్ యజమానిని డబ్బులు ఇవ్వాలని బెదిరింపులు**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి:** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం నాడు మద్యాహ్నం సమయంలో రోడ్డు నంబర్-15, వెంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్ లో గల శ్రీ బాలాజీ మిఠాయి బండార్ అనే షాప్ వద్దకు ఇద్దరు కస్టమర్ లు వచ్చి స్వీట్ కొనుకొని తింటూ కొద్ది సమయానికి అట్టి స్వీట్ నందు ఒక ఎండిన రొయ్యను చూపించి వాంతులు చేసుకొని, అట్టి షాప్ లోని స్వీట్ లో స్వీట్ తిని వారికి వాంతులు అయినట్లు తెలిపి, అట్టి ఇద్దరు వ్యక్తులు షాప్ యాజమాన్యంతో వారు మేము ప్రెస్ రిపోర్టర్ లము అని తెలిపి వారికి డబ్బులు ఇవ్వాలని, లేకపోతే వారి అట్టి షాప్ గురించి మరియు అట్టి యాజమాన్యం గురుంచి సోషల్ మీడియా లో పెడతామని బెదిరించగా స్వీట్ షాప్ యాజమాన్యం పోలీస్ వారికి ఫోన్ చేయగా అక్కడ నుండి పారిపోవడంతో అట్టి యాజమాన్యం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సరూర్ పోలీసు వారు కేసు నమోదు చేసి అట్టి వ్యక్తులను పట్టుకొని విచారించగా చిర్ర కోటేష్ వడ్లకొండ నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు వారు ఆర్ ఇ5 అనే యూట్యూబ్ ఛానల్ ఐ డి కార్డ్ పెట్టుకొని వారు స్వీట్ షాప్ లలో స్వీట్ తింటూ కొద్ది సమయానికి వారి పథకం ప్రకారం వారి వెంట తెచ్చుకున్న ఎండు రొయ్యను అట్టి స్వీట్ లో పెట్టి, అట్టి స్వీట్ తినడం వాళ్ల వారికి వాంతులు అయ్యి వారి ఆరోగ్యం పాడు అయ్యింది అని, అట్టి షాప్ యాజమాన్యం ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తూ, డబ్బులు ఇవ్వకపోతే అట్టి షాప్ తిను బండరాల గురించి సోషల్ మీడియా లో పెడతామని బెదిరిస్తూ, అట్టి షాప్ యాజమాన్యం నుండి డబ్బులు తీసుకొని తరువాత అట్టి ఇద్దరు వ్యక్తులు వాటాలు గా పంచుకుంటారని తెలిసింది. ఇట్టి వ్యక్తులు ఇంకా వేరే స్వీట్ షాప్ లలో మరియు ఇతర తిను బండరాల షాప్ లలో ఇలా చేశారేమో అనే కోణం లో సరూర్ నగర్ పోలీస్ వారు దర్యాప్తు చేస్తున్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య. ముని పల్లి,

**ఏప్రిల్19(ప్రజా జ్యోతి):** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ముని పల్లి మండల పరిధిలోని మక్త క్యాసారము గ్రామములో జరిగింది. ముని పల్లి యస్ ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం,శనివారము రోజున గ్రామానికి చెందిన పట్లొల్ల మల్లేశం,తండ్రి మాణిక్యప్ప వయస్సు.50 సంవత్సరాలు,కులము గొల్ల, వృ త్తి వ్యవసాయము. మండలము ముని పల్లి.సంగారెడ్డి జిల్లా.నివాసి, మల్లేశం మక్త క్యాసారము గ్రామ శివారులో గల ఒక ఫాం హౌస్ లో రుద్ర ప్లస్ బయో సిప్లమెంట్ పురుగుల మందు తాగి కడుపులో మంట భరించలేక అరుపులు కేకలతో చేస్తుండగా అక్కడే వ్యవసాయ చేలల్లో పనులు చేస్తున్న రైతులు చూడటం జరిగిందని 108 అంబులెన్స్ సహాయముతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించటం జరిగిందని ఎస్ఐ తెలిపారు చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగు గంటలకు మృతి చెందటం జరిగిందన్నారు. గడీ ల పండరి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి నట్లు తెలిపారు .

# సత్వరమే పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**సంగారెడ్డి , ఏప్రిల్ 19 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** అందోల్ లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ,నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్, ల్యాబులు, బిల్డింగు, ప్రహరీల నిర్మాణాన్ని తిరుగుతూ పరిశీలించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలన్నారు. కాలేజీ గ్రౌండ్లో పిల్లలు ఆడుకునేందుకు అవసర మైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్నాక్ కిచెన్లను, ఆహార సామాగ్రిని పరిశీలించారు.నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు



చేయిస్తానని హామి ఇచ్చిరూ.జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50 బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని, విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏం సమస్యలున్నాయి, ఏం కావాలో నాకు చెప్పాలని తానే స్వయంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాననిఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డీసీపీ సునీతారెడ్డికి వినతి

- బోగస్ పేర్లతో ప్రజాధనాన్ని కాజేసిన వారిపై విచారణ జరపాలి
- సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య
- ఫార్మా బాధిత రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలి
- రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి
- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి
- బినామీల పేర్లతో రూ. 30 కోట్లు కాజేసిన అధికారులు, దళారీలు

**యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ భూ సేకరణలో అసలైన వాస్తవ పట్టా దారులకు పరిహారం ఇవ్వకుండా బోగస్ పేర్లతో ప్రజాధనాన్ని కాజేసిన వారిపై విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఫార్మాసిటీ భూ బాధిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు శనివారం ఇబ్రహీంపట్నం ఏసిపి కార్యాలయంలో మహేశ్వరం డిసిపి సునీత రెడ్డికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. ఫార్మాసిటీ భూసేకరణ పేరుతో కందుకూరు, యాచారం మండలాల్లో మొత్తం 19,333 భూమినీ సేకరించిందని ఇందులో 10,200 ఎకరాల అసైన్మెంట్ భూములు, 9,133 ఎకరాల పట్టా భూములున్నాయని అన్నారు. దాదాపు 600 ఎకరాల్లో దాదాపు 100 మంది బినామీల పేర్లతో రూ. 30 కోట్లు దళారీలు, రెవెన్యూ అధికారులు వీరంతా కలిసి కాజేశారని అన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అసలైన పట్టాదారులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 121 చదరపు గజాల ఇంటి స్థలం సర్టిఫికెట్ ఇచ్చారని 500 చదరపు గజాలకు పెంచి ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 15 లక్షలు ఇవ్వాలని అన్నారు. దాదాపు 2,500 ఎకరాల భూములు ఫార్మసిటీకి ఇవ్వలేమని చెప్పినా



ప్రభుత్వం రైతులకు నోటీసులు అందజేసి అట్టి భూముల్ని నిషేధిత జాబితాలో ఉంచిందని ఈ విషయమై రైతులు హైకోర్టును ఆశ్రయించగా బలవంత భూసేకరణ చేయరాదని ఆదేశించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల పేర్లు ఆన్ లైన్లో నమోదుచేసి నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసు బలగాల మొహరింపుతో భూముల్ని సర్వే చేయించి రైతులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం భూసేకరణకు పూనుకుందని రైతుల ప్రమేయం లేకుండా భూసేకరణకు యత్నిస్తోందని సర్వే పనులు నిలిపివేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాచారం మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, కందుకూరు మండల ప్రధాన కార్యదర్శి, బుట్టి బాలరాజు, నాయకులు బర్ల మల్లేష్ వారిలో ఉన్నారు.

# క్రైస్తవుల ఐక్యతను చాటేందుకే రన్ ఫర్ జీసస్ ర్యాలీ

యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): గుడ్ ఫ్రైడే, ఈస్టర్ డే పర్వదినాలను పురస్కరించుకొని సిలువ మరణము, పునరుత్థాన సందేశం ప్రకటించే సువార్త ర్యాలీలో భాగంగా శనివారం నియోజకవర్గ పాస్టర్లు క్రైస్తవ సోదరులు సమైక్యంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం యంబీ గిల్గాల్ చర్చి నుండి పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా బృందావన్ కాలనీ ఎంబీర్ నగర్ మంచాల్ రోడ్డులో ర్యాలీ ముగిసింది. సర్వ మానవాళినీ రక్షించడం కోసం ఏసుక్రీస్తు శిలువపై ప్రాణత్యాగం చేశారని మూడవ దినమున సమాధిని జయించి తిరిగి లేచారని పాస్టర్లు అన్నారు. మానవాళి పట్ల శాంతి, సహనం, కరుణ, దయ, జాలి, క్షమ ఏసుక్రీస్తు కలిగి ఉన్నారని అన్నారు. క్రైస్తవుల ఐక్యతను చాటడమే రన్ ఫర్ జీసస్ ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కోఆర్డినేట్ చెరుకురి రాజు, మండల్ ప్రెసిడెంట్ పాస్టర్స్ కర్ణాకర్ దేవకుమార్, మధుకర్, సామెల్, ఇమ్మానియేల్ క్రిష్ణపాల్, మనీల్, గుండె రాజు సుదర్శన్, దేవదాస్, జికె రావు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## ధ్యానాంజనేయ స్వామి ఆలయ విశిష్టతలను చాటిన జర్నలిస్టులకు సన్మానం:ఈవో లావణ్య

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ విశిష్టతలను, కార్యక్రమాలను విస్తృతంగా తమ పత్రికల ద్వారా ప్రచారం కల్పించినందుకు గాను కార్యనిర్వహణాధికారిణి లావణ్య శనివారం ఆలయంలో జర్నలిస్టులకు బ్రాహ్మణోత్తములచే వేద మంత్రాలతో ఆశీర్వచనము చేసి అనంతరం శాలువాలతో కృతజ్ఞతా పూర్వక సన్మానం చేశారు. నూతన తెలుగు సంవత్సరంలో ఆలయమునకు సంబంధించి ముఖ్యమైన పర్వదినములు ఉగాది శ్రీరామనవమి హనుమజయంతి పర్వదినముల గురించి వివిధ పత్రికలు చక్కగా వాటి యొక్క విశిష్టతను తెలియజేసిన పత్రిక లలో ప్రచురించి భక్తులలో విస్తృత ప్రచారము గావించి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయు విధంగా ప్రోత్సహించినారు అన్ని పర్వదినములు విజయవంతంగా పూర్తి చేసుకొనుటకు భక్తులకు అందించవలసిన సౌకర్యాలు వివిధ అంశాల పైన అమూల్యమైన సూచనలను అందించి సహకరించిన పాత్రికేయ మిత్రులకు దేవస్థానం తరపున కృతజ్ఞతా పూర్వక సన్మానము చేయడము జరిగింది అనంతరం పాత్రికేయ మిత్రులకి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు ఆలయ అధికారి వెంకటయ్య సంతోష్ ముత్యాల శర్మ పవన్ తదితరులు పాల్గొన్నారు

## వీ నేయిల్డ్ ఇట్ వేదికగా తారల సందడి..

**బంజారాహిల్స్,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి) :** వీ నేయిల్డ్ ఇట్ లగ్జరీ యునిసెక్స్ సెలూన్ మొదటి వార్షికోత్సవ వేడుకల్లో బిగ్‌బాస్ ఫేమ్ రోహిణి, ప్రముఖ నటులు సత్య, గీతా అంజిలి, అమిక్ష పవర్ లు సందడి చేశారు. ఈ వేడుకల్లో వీ నేయిల్డ్ ఇట్ వ్యవస్థాపకురాలు పాల్గొన్నారు. వీ నేయిల్డ్ ఇట్ అనేది నగరం వేదికగా అధునాతన లగ్జరీ సెలూన్ సేవలను అందించే వేదిక. ఈ సందర్భంగా వీనేయిల్డ్ ఇట్ వ్యవస్థాపకురాలు వీణ మాట్లాడుతూ... స్పెషల్ నెయిల్స్ హెయిర్ లాషెస్, ప్రమనెంట్ మేకప్, కాస్మెటిక్ ట్రీట్‌మెంట్స్‌తోపాటు అద్భుతమైన యాంబియెన్స్, హైజీన్ ఫ్యాషన్ సేవలు, వ స్కిన్, హెయిర్, నెయిల్స్ అడ్వాన్స్‌డ్ స్కిన్ ట్రీట్‌మెంట్‌తో పాటు హెయిర్ అండ్ బ్యూటీ అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ వంటి వినూత్నమైన సెలూన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం వీ నేయిల్డ్ ఇట్ హెయిర్, నెయిల్స్ (ఎక్స్‌టెన్షన్స్, జెల్ పాలిష్), బ్యూటీ (మణి–పెడి, ఫేషియల్స్), బ్రౌస్, సెమీ పర్మనెంట్ మేకప్, బ్రైడల్ మేకప్‌లలో నగరంలోనే అత్యుత్తమ సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. వీనేయిల్డ్ ఇట్ అనేది నగరంలోని ఫ్యాషన్ హౌస్తాహికుల సౌందర్యానికి వన్ స్టాప్ బ్యూటీ సొల్యూషన్ అని తెలిపారు. ఈ మొదటి వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు సెలబ్రిటీలువీ నేయిల్డ్ ఇట్‌తో తమ ప్రయాణాన్ని, అనుభూతులను పంచుకున్నారు.




# ఎలాంటి అనుమతులు లేని వేదాంతు విజ్ఞాన్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం లో రోజు రోజుకి విచ్చలవిడిగా పుట్టగొడుగులగా అకాడమీ ఇనిస్టిట్యూట్ పుట్టుకోస్తున్నాయి.. పేరుకు మాత్రమే అకాడమీ లు లోపల నడిచేది మాత్రం డబ్బు దోపిడీ అందులో భాగంగా కొత్తపేట లో బ్రాండ్ ఫ్యాక్టరి బిల్డింగ్ నందు నాల్గొవా అంతస్తులో ఎలాంటి అనుమతులు లేకుంట వేదాంతు విజ్ఞాన్ నడిపిస్తున్నారు ఇది ఒక్కటే కాకా ఇలా అనేక చోట్ల అకాడమీ పేరుతో రాష్ట్రము లో అనేక కాలేజీ లు అనుమతులు లేకుండా నడుస్తున్నాయి ఈ వేదాంతు విజ్ఞాన్ సంస్థ కి 4,5 బ్రాంచులు ఉన్నాయ్.. ఇందులో కేవలం ఒక్క బాచుపల్లి క్యాంపస్ కి మాత్రమే అనుమతి ఉందని సమాచారం. మిగతా కాలేజీలకు అనుమతులు లెవ్వు.. అనుమతి లేకుండా కూడా విద్యార్థుల తల్లి తండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తు విద్య వ్యవస్థ ని బ్రష్టు పట్టిస్తు విద్యను వ్యాపారం గా మార్చారు ఈ వేదాంతు విజ్ఞాన్ సంస్థ లో విద్య హక్కు చట్టం ని



తుంగలో తొక్కుతూ దాదాపు వందల మంది విద్యార్థులు ఉన్న దాంట్లో కనీసం ఒక్కరికి కి ఉచిత విద్యను అందిచకపోవడం అత్యంత దారుణం అని ఇది ఇలానే కొనసాగుతూ పోతే పేద వాడు విద్య కి దూరం అయ్యే రోజులు ఎంతో దూరం లేవు అని మనం అందరం గమనించాలిసిన అవసరం ఎంతైనా ఉంది అని కాబట్టి ఇలాంటి అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో కాలేజీ లు నడిపిస్తున్న అకాడమీ ల పైన ఇంటర్మీడియట్ బోర్డు చైర్మన్, ఆర్ఆర్ డిస్టిక్ డిఐఈఓ గార్లు చర్యలు తీసుకొని తక్షణమే ఇలాంటి ధన దాహపు సంస్థలను రూపు మాపాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని మహేష్ గౌడ్ అన్నారు

# రవాణా రంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** రవాణా రంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం తెలంగాణ ఆల్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎన్ టీయూసీ) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి వై.నాగన్న గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు మీడియాకు తెలిపారు. ఇందుకు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఒక సమావేశం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు వచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.రామకృష్ణారెడ్డి, జిహెచ్ఎంసి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల బిల్లు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

**ఏప్రిల్‌ట ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజక వర్గం పట్టణములో. మండలాలలో గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేని నిరుపేదలు ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సాకారం కానుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత రూ. లక్ష చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక పైలట్ గ్రామంగా తీసుకుని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగా బేస్మిట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. లక్ష ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని ప్రతి ఆర్థిక సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. హౌసింగ్ డిఈఈ సతీష్ తివారికు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయి బాబా, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చాకరిమెట్ల లో చోటుచేసుకుంది,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చింతల్ హైదరాబాద్ కు చెందిన గొల్ల లోకేష్ (47)తండ్రి అప్పలస్వామి కులం పద్మశాలి,వృత్తి కంపెనీ వర్కర్ గా తెలుస్తుంది,ఎస్ఐ మధుకర్ రెడ్డి నీ వివరణ కోరగా,, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఇంకొన్ని వివరాలు తెలియాల్సిందని అన్నారు,

## సత్వరమే పెండింగ్ పనులు పూర్తి చేయాలి.

**వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ.**

**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి :** అందోల్ లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ,నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్, ల్యాబులు, బిల్డింగు, ప్రహరీల నిర్మాణాన్ని తిరుగుతూ పరిశీలించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలన్నారు.కాలేజీ గ్రౌండ్లో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్నాక్ కిచెన్లను, ఆహార సామాగ్రిని పరిశీలించారు.నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిరూ.జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50 బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని, విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏం సమస్యలున్నాయి, ఏం కావాలో నాకు చెప్పాలని తానే స్వయంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంపై శివ్వంపేట లో అవగాహన సదస్సు!!

+ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు!

+ మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్!!



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 19:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ,తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివ్వంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్,గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని,సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని,ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు.ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు.ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద,కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి,ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు తాసిల్దార్ కమలాద్రి,పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా,డిప్యూటీ ఎమ్మార్వో షఫీ, తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్,సహాయకులు మిరియాల చంద్రశేఖర,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,మండల మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి,సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్,మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు,కమలాపూర్ సింగ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు సత్వర న్యాయం

**ప్రజా జ్యోతి, సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూభారతి రైతుల భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల, రెవెన్యూ చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలామంది మేధావులు, రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూభారతిలో చాలా సులభతరంగా రైతు సమస్యల్ని పరిష్కరించవచ్చున్నారు. రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు మార్చడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు. రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చని, తాహాసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు, ఆర్డీఓ ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చుని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల



రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతుకు భూ సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యేలా ఈ చట్టం లో ఉందన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని కస్తూరిబా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.



## గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం....

-మాజీ ఉప సర్పంచ్ కర్రే వెంకటేశం.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్.

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19 : శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ తీసుకువచ్చిన పథకాలను మరియు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బిజెపి చేస్తున్న పనులు అలాగే పథకాల గురించి చర్చించారు. రేపటి భవిష్యత్తు కోసం తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి అందరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, మండల అధ్యక్షుడు దాసు, మాజీ ఎంపీటీసీ శివరాములు యాదవ్ మండల ఉపాధ్యక్షులు బాలకిషన్, మండల ప్రధాన కార్యదర్శిని మల్లేష్, నాగరాజు, నరసింహులు, బూతు అధ్యక్షులు శ్రీధర్, యాదగిరి, మహేష్ గౌడ్, మరియు సీనియర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేదల గుండెల్లో వెలుగు నింపిన సీఎం రేవంత్ రెడ్డి.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఆడబిడ్డలకు

ఉపయోగకరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్ పెట్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి: నిరుపేద ఆడ బిడ్డలకు ఉపయోగకరంగా ఈ కళ్యాణ లక్ష్మీ చెక్కులు అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు 42. లక్షల 4.నాలుగు వేల 8 వందల72 రూపాయలు రూపాయలు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయాలంటే ఈ రోజుల్లో చాలా కష్టం వారికి అందుకే మా ప్రభుత్వం ఆదుకుంటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ఆధారంగా నిరుపేద కుటుంబాలకు నిధులు అందిస్తున్నారన్నరు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి. ఉప తాసిల్దార్ సురేష్ కుమార్ సుభాష్ గౌడ్. ఎజాస్ పటేల్. ఏరాజ్ .సురేందర్. చంద్రయ్య. గిరి సింగ్. ప్రవీణ్ కుమార్. బాల్ రెడ్డి. వెంకట్ రెడ్డి.వెంకటయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు



# గద్వాల జిల్లాలో మరోసారి బగ్గుమన్న రాజకీయాలు



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19: జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో రెవిన్యూ కార్యాలయం సమీపంలో భూ భారతి అవగాహన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన నాయకులు సభ ప్రారంభం అయినా అనంతరం సభలోకి సరితా వర్గం సభ్యులను అడ్డుకోవడంతో పోలీస్ మధ్య కార్యకర్తల మధ్య ఉద్రిక్తత ఏర్పడడంతో సభ వేదిక నుండి సరితా వర్గం కార్యకర్తలను నాయకులను పోలీసులు తోసి వేయడం జరిగింది. అనంతరం సరిత వర్గా నాయకులు అక్కడినుంచి వెళ్లిపోవడం జరిగింది. ఈ పగతో రగులుతున్న రాజకీయం గద్వాలలో ఇంకా ఎన్నేళ్లు రగులుతూ ఉంటాదో అర్థం కాని పరిస్థితిలో నాయకులు ఉన్నారు.

# ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు

- ఆరోగ్యంగా ఉండెందుకే పోషకాహారం తీసుకోవాలి
- గర్భిణీలు బాలింతలు విధిగా హాజరు కావాలి
- ప్రీస్కూల్ సేవలు తప్పనిసరిగా పొందాలి
- సూపర్ వైజర్ సుశీల



తాండూర్ ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి : తాండూర్ పట్టణం ఇందిరా నగర్ బెగ్గర్స్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవ కార్యమాన్ని స్థానిక అంగన్వాడీ టీచర్ నర్సమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుశీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యంగా నిత్యం అందుబాటులో ఉండే చిరుధాన్యాలతో పాటు వివిధ పోషకాహార పదార్థాలను తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు , కిషోర్ బాలికలు పోషక ఆహారం లోపాన్ని అరికట్టడం కోసం కావలసిన చిరుధాన్యలను తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. గర్భస్థ శిశువు స్థాయి నుంచే ఏలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి రోజు నుండి సుమారు వెయ్యి రోజుల పాటు మంచి పౌష్టిక ఆహారం తీసుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచడమే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. వత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు వ్యాయామాలు చేయాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు చాలా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కొంతమంది మహిళల్లో రక్తహీనత ఉండటంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకున్న తల్లిదండ్రుల పిల్లలో చలాకితనం కన్పించడం చూస్తామన్నారు. బిడ్డ ఆరోగ్యంతో ఉండటం కోసం 9 నెలల పాటు తల్లి ఖచ్చితంగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అందరికి అందు బాటులో ఉండే ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే డాక్టర్ సలహా మేరకు ఐరన్ మాత్రలు వాడాలని సూచించారు. అంతే గాకుండా ప్రసరించిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగించాలని సూచించారు. తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లల్ని తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న పిల్లల్ని అంగన్వాడీలోని ఫ్రీ స్కూల్ ద్వారా అందించే ఆహారాన్ని తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలి

బాసు హనుమంతు నాయుడు



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 19: కేటి దొడ్డి మండలంలో గద్వాల్ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కె.టీ.దొడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముందుగా పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో హాజరై మాట్లాడుతూ..ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన శనివారం కె.టీ.దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో కె.టీ.దొడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు. నాటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు,మోనేష్,డి.శేఖర్ నాయుడు, వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, కురవ పల్లయ్య,ఎస్. రామునాయుడు,రాయపురం వీరేష్,రాజు నాయుడు,కృష్ణ రెడ్డి,బాసు బొజ్జయ్య,టవర్ ముక్బాల్,ముని మౌర్య,నక్క రవి, ఆంజనేయులు, మల్లాపురం రవి, ప్రహ్లాద్, నరసింహులు,క్రిష్ణ, మోహన్, నాగరాజు, రాముడు, తిమ్మప్ప, హనుమన్న మరియు మాజీ సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం

**గద్వాల (ప్రజా జ్యోతి)ఏప్రిల్ 19:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేటిదొడ్డి మండల శివారులో ఉపాధి హామీ పనులు చేస్తుండగా మృతదేహం కలకాలం ఓ వ్యక్తి అనుమానస్పద మృతి,హత్య చేసి పూడ్చి పెట్టారంటూ అనుమానం వ్యక్తం చేసిన స్థానికులు,సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించే పనిలో గద్వాల సీఐ, కేటిదొడ్డి ఎస్సై,మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలింపు.పోలీసు విచారణలో వెల్లడికానున్న పూర్తి వివరాలు.

# మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఏప్రిల్19:నారాయణ పేట జిల్లాలోని కొత్త మండలాలైన కొత్తపల్లి, గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని మూడు ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను చూశారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను రెండు రోజులలో ఇప్పించాలని తహసిల్దార్ జయ రాములు ను ఆదేశించారు. అనంతరం గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో ఉన్న బండరాలను గుత్తేదారు తొలగించడంతో శనివారం భవన నిర్మాణానికి అధికారులు మార్కింగ్ వేశారు. గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు సైతం ఇసుక సమస్య ఉందని గుత్తేదారు కలెక్టర్ కు తెలిపారు. రెండు,మూడు రోజులలో ఇసుక సమస్య కు పరిష్కారం చూపిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ విలోక్, కొత్తపల్లి, గుండుమాల్ తహసీల్దార్లు జయ ప్రకాష్, భాస్కర స్వామి, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ అభియాన్



**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 19 ప్రజ జ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మరియు అంబేద్కర్‌ను అవమానిన్చా, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ యాత్రలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ లో సమావేశం నిర్వహించి అక్కడకు వచ్చిన వారితో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి,ర్యాలీగా గగ్గలపల్లి గ్రామానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు,యంపి మల్లు రవి,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారు,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్19:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం మరికల్ మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ లోని మీటింగ్ హాల్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి హాజరయ్యారు. సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని, ఈ నెల 17న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని పైలెట్ గా ఎంపిక చేసిన మద్దూరు మండలం కాజీపూర్ లో పోర్టల్ పై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సు ను ప్రారంభించారని తెలిపారు. ధరణిలో 33 మ్యాడుల్స్ ఉన్నా ఏది దేనికోసమో తెలిసేది కాదని, కానీ ఈ కొత్త చట్టం లో సులభతరమైన, అందరికీ అర్థమయ్యేలా 11 మ్యాడుల్స్ ఉన్నాయన్నారు. గతంలో సాదా బైనామా ఒక్కటి కూడా చేయలేదని, కోర్టు స్టే కూడా ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సీసీ ఎల్ ఏ నుంచి కోర్టు స్టే ను వెకెంట్ చేయిస్తారన్నారు. భూ సమస్యలను బట్టి తహసిల్దార్, ఆర్డిఓ, రెవిన్యూ కలెక్టర్ స్థాయిలో అధికారాలు ఉన్నాయని, వారి పరిధి కంటే ఎక్కువ సమస్య ఉంటే కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఈ పోర్టల్ లో అప్పీలు కు ఆస్కారం కల్పించారని, తహసిల్దార్ స్థాయిలో అభ్యంతరముంటే ఆర్డిఓ కు, ఆర్డీవో స్థాయి లో కూడా అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 4, 5 ల గురించి అందరూ తెలుసుకున్నారు. జూన్ 2 నుంచి అన్ని గ్రామాలు, మండలాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ.. చట్టం గురించి రైతులకు అర్థం అయితే సగం సమస్యలు పరిష్కారం అయినట్లే అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చాలామంది రైతులు రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుల గురించి ఆలోచించి ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చి మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీ మీ గ్రామాలలో అందరికీ చెప్పాలని ఆమె కోరారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఈ చట్టాన్ని తయారు చేశారన్నారు. ఆధార్ కార్డు ఎలాగో ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును ఒక నెంబర్ ను రైతులకు ఇస్తారని ఆమె తెలిపారు. ధరణి గురించి ఇంకా చాలా మందికి తెలియదని, అలా కాకుండా కొత్త చట్టం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కొత్త చట్టంపై అందరికీ అవగాహన ఉంటే ఎవరికి వారే అధికారుల వద్దకు వెళ్లి పని చేసుకోవచ్చన్నారు. ధరణిలో సాదా బైనామాలకు అవకాశం లేకపోయిందని, ఇప్పుడు వాటికి పరిష్కారం లభిస్తుందని, నియోజకవర్గంలో వెయ్యి సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. సమస్య పరిష్కారం కోసం ధరణి లో దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సదస్సులకు ఎక్కువ సంఖ్యలో రైతులు రావాలని ఎమ్మెల్యే కోరారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకుని గొడవలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. రైతు సంఘాల నాయకులు భూ భారతి చట్టంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. జూన్ 2 తరవాత అధికారులే గ్రామాలకు వచ్చి రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని ఆమె తెలిపారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లోని తహసిల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాలను కలెక్టర్ , ఎమ్మెల్యే పరిశీలించారు. కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఏ వో రహమాన్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాం రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన ప్రధాన కార్యదర్శిగా సైదులు ఎన్నిక



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సిపిఎం పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా శనివారం వర్దం సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వర్దం పర్వతాలు పేర్కొన్నారు. అచ్చంపేట సిపిఎం పార్టీ అచ్చంపేట డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ద పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,ఎల్ దేశ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది వారి ఆధ్వర్యంలో బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వర్ద%శీ% సైదులు నీ అచ్చంపేట సిపిఎం మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాగా సైదులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ఉపాధ్యక్షులుగా నాగర్ కర్నూల్ నూతన జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు విద్యార్థి యువజన రంగంలో చురుకుగా పనిచేస్తున్నందువలన వారికి ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు .ఈ సందర్భంగా వర్దం సైదులు మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ నాపై నమ్మకం ఉంచి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు నాగర్ కర్నూల్ జిల్లా కమిటీకి నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు అచ్చంపేట మండల ప్రజాసమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ ప్రజల సమస్యల సాధన కోసం నిలబడి పేద ప్రజల తరపున సిపిఎం పార్టీగా గళం ఎత్తుతానని అన్నారు అదేవిధంగా భవిష్యత్తులో కార్మికుల పట్ల మరియు పేద ప్రజల పట్ల సమస్యలు వస్తే సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడానికి ముందడుగు వేస్తానని అన్నారు ప్రజల్లో ఉండి ప్రజల సమస్యల పై ఉద్యమాలు చేపడతానని అన్నారు నాకు ఇచ్చిన బాధ్యతలను బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు ప్రజా సమస్యల సాధన కోసం కార్మికులు ప్రజలు సిపిఎం కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు.



## ఉపాధి పథకం కూలీలకు ఏడు వారాల నుంచి అందని వేతనాలు

**నంగునూరు ప్రజా జ్యోతి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాల కోసం నెల రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ వ్యవసాయ పనులు డిసెంబరులోనే ముగియడం మండలంలో రబీ సాగు నామమాత్రంగానే వుండడంతో కొద్దిమంది కూలీలకు మాత్రమే పొలం పనులు లభిస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి హామీ పథకం పనులపైనే ఆధారపడ్డారు. జనవరి మొదటి వారం నుంచి సాగునీటి వనరుల్లో పూడికతీత పనులు చేస్తుండగా ఇంతవరకు ఒక్కసారి కూడా కూలి డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడలేదని వాపోతున్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ పనులు అంతగా లేకపోవడంతో జాబ్ కార్డు వున్న ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక్కరైనా ఉపాధి పనులకు వెళుతున్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదిలో వంద రోజులకు తగ్గకుండా పనికల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో కూలీలకు పనులు కల్పిస్తున్నారు. పనిలోకి వచ్చిన కూలీ పేరు చేసిన పని పరిమాణాన్ని రోజూ ఫీల్డు అసిస్టెంట్‌లు ఆన్‌లైన్‌లో నమోదుచేస్తారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ వారానికి ఒకసారి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పోర్టల్‌కు అప్‌లోడ్ చేస్తారు. రెండు వారాల్లోగా కూలీల ఖాతాలకు సొమ్ము జమ కావాలి. కానీ మండలం ఉపాధి హామీ పథకం కూలీలకు ఏడు వారాల నుంచి ఒక్కసారి కూడా కూలి డబ్బులు పడలేదు. జనవరి ఆరో తేదీ నుంచి కూలీలు పనులకు వెళుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సుమారు వారం రోజులపాటు పనులు ఆపేశారు. అనంతరం యథావిధిగా పనులు నిర్వహిస్తున్నారు. వాస్తవంగా జనవరి మొదటి వారంలో చేసిన పనులకు మూడో వారంలో కూలి డబ్బులు అందాలి. కానీ నెల రోజులు దాటినా ఖాతాల్లో డబ్బులు పడలేదు. రోజు వారీ కూలీల హాజరు చేసిన పని పరిమాణాన్ని అప్‌లోడ్ చేయడం వరకే తమ బాధ్యత అని నిధులు విడుదల, కూలీల ఖాతాల్లో జమ చేయడం అన్నది కేంద్రం చేతిలో వుంటుందని చెబుతున్నారని కూలీలు వాపోతున్నారు.ఇంటి ఖర్చులకు ఇబ్బంది పడుతున్నాం

## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.


**రాయపోల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** రాయపోల్ మండల కేంద్రంలో శనివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, సిద్దిపేట జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ శశికాంత్,ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, మండల యూత్ యూత్ అధ్యక్షులు దయాకర్, ఉపాధ్యక్షులు పాపని నరేష్, తుడుం ప్రశాంత్, మండల సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి, దుర్గాప్రసాద్, పాల రామ గౌడ్, లక్ష్మారెడ్డి, పుర్ర నర్సింలు, వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామి, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మైపాల్,బాకీ మల్లేశం, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న సయ్యద్ సదరుద్దీన్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

**-21న గందోత్సవం,ఖవాలీ**

**-22 ఫాతీహా ఖాని,అన్నదానం**

**-23 న దీపారాధన,అన్నదానం**



**నాగర్ కర్నూల్ (టౌన్) ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డులో గల "హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ" రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు ఈనెల 21వ తేదీన ప్రారంభమవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు. 21వ తేదీ సోమవారం రాత్రి 8 గంటల 30 నిమిషాలకు మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరుకొని గంధం హజరత్ సయ్యద్ షా రహమతుల్లా అలై దర్గాకు చేరుకుంటుందన్నారు. రాత్రి గంధం అనంతరం దర్గాలో చాదర్ల సమర్పణ ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర కార్యక్రమాలు,అన్న,ప్రసాద వితరణ ఉంటాయి. మరుసటి రోజు 22 వ తేదీ మంగళ వారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. మూడవ రోజు 23వ తేదీ బుధ వారం రోజు దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ధార్మిక,ఆధ్యాత్మిక,అన్నదాన కార్ర్యమాలు ఉంటాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు.



## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**నాగర్ కర్నూల్ (టౌన్)ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇండ్ల సమస్య చాలా కాలంగా పెండింగ్ లో ఉందని. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ వారి అర్హతను గుర్తించి ప్రభుత్వపరంగా ఇ%శీ%డ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల ను మంజూరు చేయాలని కోరుతు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నాకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,హెచ్-143 యూనియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్,రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,జాతీయ నాయకులు జెమిని సురేష్,ఉమా శంకర్ హౌదేకార్,మహమ్మద్ రవూఫ్,టి. యు. డబ్ల్యూ.జే యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ రావు,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందించారు. అంతకుముందు మంత్రి పొంగులేటికి జర్నలిస్టులు శాలువలు పూల బొకేలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. వినతిపత్రంలో జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో ప్రభుత్వపరంగా భూములను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందించడంలో ప్రభుత్వ నిబంధనల వల్లజాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టుల కోసం గుర్తించిన స్థలాలలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరగా మంత్రికి అందించిన వినతిపత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ కు అందించి సమస్య ను పరిష్కరించాలని మంత్రి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143),తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ల నాయకులు రాజేష్ గౌడ్, శేఖరా చారి, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ బాలు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27 న జరగబోయే పార్టీ రజతోత్సవ వేడుకలకు గులాబీ కార్యకర్తలు చీమల దండులా కదిలి రావాలని ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16 నెలల కాంగ్రెస్ పాలనలో చీకటి రోజులు కమ్ముకున్నాయని, ప్రజల్లో నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ శకం ఇక ముగిసినట్లేనని, త్వరలోనే బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని, కార్యకర్తలు ఎవరు ధైర్యం కోల్పోవద్దని అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు ఒక్కొక్క కార్యకర్త కనీసం 10 మందిని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాగృతి నాయకులు అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



